యాళ్ల నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలంధ్ర - హిరమండలం : పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా హిర మండలం మండలంలోని కొండ రాగోలు గ్రామానికి చెందిన యాళ్ల నాగేశ్వరరావుకు పదవి వరించడంతో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందా రావుతో పాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా టీడీపీ పార్టీని నమ్ముకున్న నాగేశ్వరరావు మండలటీడీపీ అధ్యక్షులు కొన్ని సంత్సరాలు ఉన్నారు కొండ రాగోలు గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా కొన సాగేరు పార్టీని నమ్ముకున్న ఆయనకు పదవి దక్కడంతో చాలా మంది పార్టీలకు అతీతంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతాడ బుడ్డు సుభాలయఆర్ ఆర్ సర్పంచ్ లంక రోజారాణి లాయర్ గేదెల సూర్యం హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా.పోతురాజు శ్రీధర్ పి.అప్పలరెడ్డి వి.సాయి తదితరులు ఉన్నారు.

విద్యార్థినిపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- బాధ్యులపై చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలి!
- ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర - మెలియాపుట్టి : మండల పరిధిలో గల బందపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని పై దొంగతనం అంట కడుతూ విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా నీచమైన ఘటనని తక్షణం బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి తక్షణం అరెస్టు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షు కార్యదర్శులు గణేష్ వెంకటేష్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగులు, పనిచేసే సిబ్బంది మినహా మిగతా ఎవరికి లోపలికి అనుమతి లేని నేపథ్యంలో సంబంధం లేని వ్యక్తులు లోపలికి రావడంతో పాటు విద్యార్థులపై దాడికి దిగబడటం ఎంతవరకు సమంజసమని దీనికి సంబంధించి పర్యవేక్షించల్సిన అధికారులు ఏమి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ మరియు ఎస్టీ కమిషన్, సుమోటోగా కేసు నమోదు చేయాలని, విద్యార్థిని పై దాడికి దిగబడిన సదరు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని, పిఈటి పై శాఖా పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, విద్యార్థినికి రక్షణ కల్పించాలని గిరిజన విద్యార్థి పై దాడి చేసిన సదరు వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయకుంటే ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చి బందుకు పిలిపిచ్చి విద్యార్థినికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఖగేశ్వరారావు, బి.భాస్కరరావు, జి.రవి, కె.బాబురావు, రాజేష్, జన్ని చంద్రరావు, సవర ధర్మారావు, ఎస్. ప్రభాకరరావు, ఎస్.జగన్, ఎస్. డిల్లేశ్వరరావు, జె. దాలయ్య, ఎస్. జగదీశ్వరరావు, గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివాసి గిరిజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు వరహాలు కృష్ణారావు సైతం సంబంధిత విషయమై గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలపై మానసిక - శారీరక దాడులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూనే పాఠశాల పీడిని తక్షణం విధుల నుండి తొలగించాలని వివిధ డిమాండ్లతో కూడిన ప్రకటనలో ఆయన కోరారు.

సీపాన వెంకటరమణకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - కవిటి : శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కవిటి మండలం బైరిపురం గ్రామంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సీపాన వెంకటరమణకు నియోజక వర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు అభి నందించారు. రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయం వద్ద నాలుగు మండలాల కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ పార్టీ కోసం. కష్టపడిని ప్రతీ ఒక్కరికీ పార్టీ గుర్తింపు ఇస్తుందని పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి పనిచేసిన వెంకటరమణ సేవలకు గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతరులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయ మన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం అభినందనీయమైన విషయమన్నారు, రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ ఎస్, సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్ పాల్గొన్నారు.

టాలెంట్ పరీక్షలకు 300 మంది హాజరు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీగాయిత్రి విద్యాలయం ప్రిన్సిపాల్ టి.అర్జున్ చక్రవర్తి అన్నారు. గురువారం గరుడభద్ర శ్రీ గాయిత్రి విద్యాలయంలో నియోజకవర్గ స్థాయి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షలకు వచ్చిన విద్యార్థులకు అన్ని రకాల సదుపాయ ఏర్పాట్లు చేశారు. మరో రెండు రోజుల్లో ఈ పరీక్షల ఫలితాలు వెల్లడిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నేత, వైస్ ఎంపీపీ లోతుగడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరులో ఎన్ఎన్ కాలనీలో క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ రమణ ఆహ్వానం మేరకు టీడీపీ నేత వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జీసెస్ అందరికి చల్లగా శాంతి యుత జీవనాన్ని ఇచ్చేటట్టు చూడాలని ఆయన కోరారు. అలాగే క్రీస్తు సోదరి, సోదరులు అందరికీ అయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫాస్టర్ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిత్యవసర సరుకులు వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేయడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి



విశాలాంధ్ర - సోంపేట : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయి నూరవ జయంతి కార్యక్రమం గురువారం సోంపేటలో బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో వాజ్పాయ్ విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు తెరుకోటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి బీన వంశి, కొంచాడ రవి ప్రసాద్,వూనా పాండురంగ, మండల టిడిపి అధ్యక్షుడు మద్దు కుమార్, చిత్రాల శ్రీనివాస్, చిత్రాల శేఖర్, రెల్ల నారాయణ, బీన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న పండగ క్రిస్మస్ : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండగ క్రిస్టమస్ అని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం స్టేడియం ధరి సెయింట్ లూథరన్ చర్చ్ క్రిస్మస్ ప్రార్థనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శాంతి, దయా, కరుణ, ప్రేమ ఒంటి తత్వాలను బోధించి ప్రపంచశాంతికి మార్గా నిర్దేశం చేసిన మహనీయులు యేసు క్రీస్తు అని, ఆయన పుట్టినరోజు సందర్భంగా క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో 80 ఫీట్ నందు 20 సెంట్లు స్థలం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు కేటాయించామని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలోనే కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలియజేశారు. సెయింట్ లూథరన్ చర్చకు వెళ్లే మార్గంలో రోడ్డు లేకపోవడంతో కమిటీ సభ్యులు విజ్ఞాపన మేరకు సీసీ రహదారిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బరియల్ గ్రౌండ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో సోలార్ లాంప్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సెయింట్ లూథరన్ చర్చ్ పాస్టర్ టి కిరణ్, ట్రెజరర్ హెన్రీ, జ్యోతి ఫ్రెడ్రిక్, ఇతర కమిటీ సభ్యులు, చర్చ్ సంఘ సభ్యులు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా ఆస్పత్రిలో హల్చల్ చేసిన నాగుపాము

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఉదయం నాగుపాము హల్చల్ చేసింది. ఉదయం విధులకు వెళ్లిన సిబ్బంది మొదటి ఫ్లోర్ లో ఉన్న రక్త పరీక్షల గది తలుపు తెరిచిన వెంటనే నాగు పాము దర్శనమిచ్చింది. దీంతో సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళన చెందారు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది చాకచక్యంగా పాముని బయటికి పంపించే ప్రయత్నం చేయగా ల్యాబ్ రూమ్‌లోకి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం కొంత సమయం బుసలు కొడుతూ హల్చల్ చేసినప్పటికీ ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది చాకిచెక్కంగా ఓ కవర్లోకి ఆ పాముని పంపించే ప్రయత్నం చేశారు. విషపూరితమైన నాగు పామును చూసి ఆసుపత్రిలో ఉన్న రోగులు మరియు సిబ్బంది భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. ఆ పామును ఆస్పత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్ సమీపంలో వదిలేసినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆస్పత్రి గదులను మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాలని అలాగే అన్ని గదులను పరిశీలించాలని ఆస్పత్రి అధికారి సూర్యారావు సిబ్బందికి తెలియజేసినట్లు తెలిపారు.

ఆలయం నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి బీచ్ రోడ్డులో దాతల సహకారంతో నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం గాలి గోపురం నిర్మాణం కొరకు ఇటుకులకు శ్రీ వాణి గాన కళా సమితి గౌరవాధ్యక్షులు పండి దేవేంద్ర మూర్తి గురువారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన దాతృత్వానికి ఆలయ కవిటి సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

కానుకలను పంపిణీ చేసిన కొరికాన

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : పాతపట్నం నియోజక వర్గంలో ఉన్న క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు శ్రీకాకుళం జిల్లా సుధా చైర్మన్ కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకురాలు కొరికాన భవాని దంపతుల ఆధ్వర్యంలో క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల క్రైస్తవ మందిరాలకు స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తల ద్వారా వస్త్రాలు,కేక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వాజ్ పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

బీజేపీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ

విశాలాంధ్ర - టెక్కలి : వాజ్ పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెటింగ్ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. దివంగత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా చేసుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే లక్ష్యంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చూడాలనేదే ఆయన ఆశయమని, దానికి అనుగుణంగా ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని, ఆ అడుగులో మనం అందరం భాగస్వాములై ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ జన్నీ పరమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీనారాయణ, నందిగాం మండల అధ్యక్షులు ఏదురు కామరాజు, చింతాడ శ్రీను,ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిస బాబూ రావు, నాగేంద్ర రాజు,సంపత్ రావు రమేష్, కిషోర్, పోలాకి కృష్ణవేణి, అశ్విని,కామేశ్వరి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం.. నవ చైతన్యం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో గురువారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం అన్ని వర్గాల్లోనూ నవ చైతన్యం నింపింది. విద్యార్థులు యువకులు పెద్దలు మహిళలు ఎలా అన్ని వర్గాలు హాజరై ఈ కార్య క్రమంలో హిందూ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వామి స్థైర్యానంద సరస్వతి, స్వామి ప్రకాశానంద సరస్వతి అతిథులుగా హాజరై చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. హిందూ ధర్మానికి మించిన మరో ధర్మం ఈ విశ్వంలో లేదని గుర్తు చేశారు. అనేకమంది ఋషులు, మహాత్ములు పుణ్యపురుషులు ఏలిన విశాల భారతావనిలో వందల ఏళ్ల తరబడి కొనసాగుతున్న హిందూ ధర్మ పరంపర మరింత పటిష్టమై భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. మాధవ్ పాత్ర, పూర్ణ చంద్రిక కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గోపూజ తులసి పూజ భగవద్గీత పారాయణం కోలాటం శాస్త్రీయ నృత్య ప్రదర్శన బాల బాలికలచే సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోర్రాయి వాసుదేవరావు

విశాలాంధ్ర - కవిటి : టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కవిటి మండ లానికి చెందిన కోర్రాయి వాసుదేవరావు నియమి తులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసింది.

రాష్ట్ర పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలి

రగ్బీ జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ

విశాలాంధ్ర - టెక్కలి : రగ్బీ రాష్ట్ర పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం అండర్ 15 ఇయర్స్ ఛాంపియన్షిప్ రాష్ట్ర పోటీలకు రగ్బీ జిల్లా స్థాయి జట్టును ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనుక్షణం తమ లక్ష్యం కోసం పోరాడాలని, పోటీలలో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారుల సత్తాని రాష్ట్రస్థాయిలో చాటి చూపాలని అన్నారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి బాయ్స్ అండ్ గర్ల్స్ సుమారుగా 225 క్రీడాకారులు హాజరైనట్లు జిల్లా రగ్బీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బాడాన నారాయణరావు తెలిపారు. మొత్తం టీం 24 మందికి (బాలురు 12 మంది బాలికలు 12) మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ 29.12.2025 నుండి 30.12.2025 కర్నూలు జిల్లా ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ కర్నూలులో పోటీలకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుల కర్నూలు వెళ్లడానికి క్రీడాకారులు దుస్తులు మరియు ప్రయాణ ఖర్చులు శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు డొంకన రామకృష్ణ అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శి పొన్నాడ పార్వతీశం, లోకేశ్వరరావు, పరశురాముడు, పి.జగదీష్, ఎస్.రమేష్, సత్యనారాయణ, జానకి, శ్యామలరావు, సీతయ్య, నర్మదా మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ అనుమతులు ఉన్నాయా...!

- పారిశ్రామ మరియు కాలుష్యం అనుమతులు లేవని అధికారులకు ఫిర్యాదు - కార్మికుల భద్రతపై నిర్లక్ష్యం
- తూతూ మంత్రంగా తనిఖీలు ప్రక్రియ అంటూ గ్రామస్తులు ఆరోపణ
- కాలుష్యంతో పంట పొలాలు మరియు ప్రజల ఆరోగ్యాలు నాశనం
- అనుమతులు రాకుండా పారిశ్రమను ప్రారంభించారంటూ గ్రామస్తుల ఆరోపణ
- భద్రత నియమాలపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు విన్నపం



విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని రావివలస పంచాయతీ రావివలస గ్రామంలో ఉన్న పారిశ్రమలో కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సంస్థలు పనులు చేస్తూ స్థానిక గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తున్నారు. అయితే ఈ మధ్య కొన్ని పరిశ్రమ యాజమాన్యాలు కొన్ని సంవత్సరాలు లీజు అనే పేరుతో గ్రామస్తుల షరతులతో పారిశ్రమలను ప్రారంభిస్తున్నారు. కానీ అక్కడ పరిస్థితులు వలన ఆరు నెలలు లేదా సంవత్సరానికి మూసి తిరిగి వెళ్ళి పోతున్నారంట... ఈ మధ్య కాలంలో ఓస్వాల్ మినరల్స్ లిమిటెడ్ సంస్థకు సంబంధించి ఫెర్రో అలాయిస్ పేరుతో ఒక పారిశ్రమ ఇటీవల ప్రారంభమైంది. అయితే రాత్రి సమయాలలో ఆ పారిశ్రమ నుండి వివిధ రంగులతో కూడిన కాలుష్యం పొగ విపరీతంగా వెదజల్లడంతో స్థానిక యువత గమనించి అసలు ఈ పారిశ్రమకు పనులు చేసుకునే అనుమతులు ఉన్నాయా... కాలుష్యం పై అనుమతులు ఉన్నాయా... అనే సందేహంలో గుసగుసల పడ్డాయి. రోజు రోజుకి పెరుగుతున్న కాలుష్యం వాతావరణాన్ని చూసి యువత దీనిపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య కంట్రోల్ బోర్డ్ కి ఫిర్యాదు చేశారు. ఇటీవల బుధవారం జిల్లా నుండి కాలుష్య నియంత్రణ అధికారులు ఆ పారిశ్రమను పరిశీలించారు. అప్పుడు పారిశ్రమపై గోప్యంగా ఉన్న నిజాలు యువత ముందుకు వెలుగులోకి వచ్చాయి. కాలుష్య నియంత్రణ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్నారే తప్ప... అనుమతులు ఇంకా రాలేదని స్పష్టంగా అధికారులు తెలిపినట్లు స్థానిక గ్రామస్తుడు అనపాన జనార్ధన రెడ్డి ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. పారిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత గాని రక్షణ గాని లేకుండా పనులు చేయిస్తున్నారని, తక్కువ వేతనంతో కార్మిక ప్రాణాలను లెక్కచేయకుండా పారిశ్రమ ప్రతినిధులు పనులు చేయించుకుంటున్నారని, కనీసం మాస్కులు, చేతి గ్లౌజులు, షూ లాంటి రక్షణ లేకుండా కార్మికుల ప్రాణాలత చెలగాటాలు ఆడుతున్నారని వాపోతున్నారు. ఈ పారిశ్రమపై ఎలాంటి అనుమతులు లేకుండా పనులు నడుపుతున్న ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆ పారిశ్రమ చుట్టుపక్కల ఒక చిన్నారులు చదువుకునే పాఠశాల మరియు విద్యుత్ శాఖ కేంద్రం దగ్గరలోనే ఉన్నాయని, విద్యుత్తు ప్రమాదం ఏ నిమిషములోనైనా సంభవించవచ్చని అందుకు అనుగుణంగా పారిశ్రమలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన ఎంతో ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం వాటిల్లే అవకాశాలు ఉంటాయని కాలుష్య అధికారులకు గ్రామస్తులు తెలిపారు. అయితే పారిశ్రమలో ఫైర్ సేఫ్టీ లేదని, ఫైర్ సేఫ్టీ కోసం ఎన్ఓసి అయినా తీసుకున్నారా అని గ్రామస్తులు అధికారులకు ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు అధికారులు గానీ, పారిశ్రమ యాజమాన్యం గాని స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని, నెమ్మదిగా అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు. దీంతో భద్రత చర్యలపై గ్రామస్తులకు కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలుపు తున్నారు. ఏది ఏమైనా కార్మికుల భద్రత, గ్రామస్తుల భద్రత కోసం ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత మరల పారిశ్రమను ప్రారంభించాలని, గ్రామస్తులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పారిశ్రమపై పూర్తి అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

పారిశ్రమ కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు పర్యావరణం నాశనం : రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామం రావివలస గ్రామమని ఎప్పుడు పచ్చని పంట పొలాలతో స్వచ్ఛమైన గాలిలో నివసిస్తున్న గ్రామ ప్రజలకు ఇలాంటి ప్రమాదమైన పరశ్రమ కాలుష్యముతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అంటున్నారు. రాత్రి సమయంలో అధిక కాలుష్యం పొగలు గ్రామ చుట్టుపక్కలంతా వెదజల్లుతూ పంట పొలాలు, నీరు, ప్రాణవాయువు అంతా నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. పారిశ్రమలో జరిపిన వ్యర్థాలను భూగర్భంలో పాతి పెడుతున్నారని, దీనివలన సుమారు కొన్ని కిలోమీటర్ల వరకు నీరు కాలుష్యంగా మారుతుందని అంటున్నారు. ఈ ప్రమాదకరమైన పారిశ్రమ ద్వారా చుట్టుపక్కల పంట పొలాలు, నీరు, గాలి మరియు ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువ శాతం కనిపిస్తున్నాయి కాబట్టి గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుపై కృషి చేస్తాం

విశాలాంధ్ర - టెక్కలి : ప్రభుత్వం నుంచి ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుపై కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు పి.మురళీ కృష్ణ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలో గల మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో పని చేస్తున్న యంఐఎస్ కో ఆర్డినేటర్‌ల ఆత్మీయ సమావేశం ను వ్యవస్థాపకుల వి.బాలరాజు ఆధ్వర్యంలో టెక్కలి మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.మురళీ కృష్ణ (సరుబుజ్జిలి) ప్రధాన కార్యదర్శిగా కె.ఉపేంద్ర (ఎల్.ఎన్.పేట) ఆర్థిక కార్యదర్శిగా బి.రామ్ ప్రసాద్(సోంపేట) ఉపాధ్యక్షులుగా బి.శశిరేఖ దేవి(నరసన్నపేట) సహాయ కార్యదర్శిగా ఆర్.సంతోష్ కుమార్(టెక్కలి) సలహాదారులుగా ఎస్.గౌరీ శంకర్ (శ్రీకాకుళం) డి.సి.హెచ్.రాంబాబు (మందస) సభ్యులుగా జి.చంద్రశేఖర్ (లావేరు) వై.లింగరాజు(మెలియపుట్టి) ఎస్.కళ్యాణి(కంచిలి) పి.విజయ్ (రణస్థలం)లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ మండల విద్యాశాఖలో ఒక మూల స్తంభంగా అన్ని కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వం నుంచి ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో గల 25 మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మఫ్ వేడుకలు

విశాలాంధ్ర - నందిగాం : మండలంలోని నందిగాం, లఖిదాసుపురం, కల్లాడ, పాలవలస, లట్టిగాం, కొత్త అగ్రహారం తదితర గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాలవలస ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో చిన్నారులు చేసిన నృత్యాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో పాస్టర్లు సుకుమార్విద్యాసాగర్, కాలెబ్, నరేంద్రపురం, కాపుతెంబూరు సర్పంచులు బోకర సన్యాసిరావు, పోలాకి మోహనరావు, సుభద్రాపురం మాజీ సర్పంచి కుజ్జ తాతయ్య పలువురు భక్తులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లాలో గత ఏడు రోజుల నుండి 104 ఉద్యోగుల సమస్యల కోసం నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా 23 వ తారీఖున కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఇదే నిరసనలో భాగంగా గురువారం నాడు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ని 104 ఉద్యోగులు కలిసి సమస్యలు జన్మించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను వివరించారు. ఈ సమస్యల పైన మంత్రి మాట్లాడుతూ కచ్చితంగా నేను భవ్య కంపెనీ వాళ్ళతో మాట్లాడతాను, కచ్చితంగా ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా 104 ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు (ప్రెసిడెంట్) చల్లా నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం. రామారావు, ప్రధాన కార్యదర్శి ధర్మాన కిరణ్ మరియు జిల్లా కమిటీ, కోట రమణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏదైనా..కబ్జాలు కామన్..ఎర్ర చెరువు హాం ఫట్

విశాలాంధ్ర - పలాస : కాదేదీ కబ్జాకనర్హం అన్న చందంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో కబ్జాల పర్వం కొనసాగుతుంది. ప్రభుత్వ భూములు, కాలువలు, ఆఖరికి చెరువులకు రక్షణ లేకుండా పోయింది.ఈ సారి ఆక్రమణ దారుల కన్ను చెరువుల పై పడింది. మున్సిపాలిటీ రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఎక్కడ చెరువు కనబడిన ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేస్తున్నారు. పలాస పురుషోత్తపురంలో సర్వే నెంబర్ 29 లో ఎర్ర చెరువు గరేలో అక్రమ కట్టడాలు యథేఛగా కొనసాగుతున్నాయి. ఆ వార్డ్ టిడిపి ఇంచార్జ్ అండదండలతో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టిడిపి చోటా నాయకులు అక్రమ దారులకు అండగా అక్రమాలకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు మౌనం వెనుక ఆంతర్యమేమిటో తెలియట్లేదు. పురుషోత్తపురంలో సర్వే నెం. 29లో 26 ఎకరాల 80 సెంట్ల విస్తీరణం గల ఎర్ర చెరువులో చాలా వరకు దురాక్రమణకు గురైనట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 31 వ వార్డు సీతారామ నగర్ సచివాలయానికి కూత వేటు దూరంలో చెరువు గరరేలో కబ్జాలు జరుగుతున్నా అధికార యంత్రాంగానికి కనిపించక పోవడం గమనార్హం. ఎర్ర చెరువు గరాన్నీ చదును చేసి షెడ్డులు వేసేశారు. మరి కొందరు రేకులతో పెన్సింగ్ వేసి చెరువు పరివాహక ప్రాంతాన్ని చెరువు గరాన్నీ ఆక్రమించేశారు. గతంలో చెరువు కబ్జా కాకుండా హద్దులు వేసినప్పటికీ వాటిని చెరి పేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. చెరువులు, వరద కాలువలు ,పంట కాలువల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు ఆర్డీవో పరిశీలన చేసి అక్రమ కట్టడాలు కూల్చివేయాల్సి ఉండగా ఎందుకు చర్యలు చేపట్టడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎర్ర చెరువులో , వరద కాలువల పై అక్రమ కట్టడాలు తొలగించాలని కోరుకుంటూ పలువురు వి జే ఆర్ ఎస్ గ్రీవెన్స్ లో పిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేసి చెరువులు కాలువలకు రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

దివంగత భామిడి సుశీల స్మారక మేఘ క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభించిన సీఐ చింతాడా

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం ఓంగ్రు జోల గ్రామం లో దివంగత భామిడి సుశీలమ్మ స్మారక మేఘ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్‌రావు గురువారం ప్రారంభించారు. సుశీలమ్మ కుమార్డ్ హైదరాబాద్ ఏం. పి.హెచ్చి డెవలపర్స్ అధినేత, సామాజిక వేత్త భామిడి రాజు ఆధ్వర్యంలో సుశీలమ్మ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో 90 టీమ్‌లు పాల్గొన్నారు. గెలు పొందిన టీమ్లీ లుకు ప్రథమ, ద్వితీయు, తృతియ. బాహు మతులుగా 30 వేలు, 20 వేలు, 10 వేలు రూపాయలు నగదు గా ఇవ్వనున్నట్లు ఈ టోర్నమెంట్ స్పాన్సర్ ఏం.పిహెచ్. డెవలపర్స్ అది నేత సామజిక వేత్త భామిడి రాజు ప్రకటించిన విషయం తెలిసిందే.

హరిపురంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

విశాలాంధ్ర - మందస : సమాజంలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో హరిపురంలో డ్రగ్స్ బ్యాన్‌పై విస్తృత ర్యాలీ నిర్వహించారు. ఝూన్కర్ స్టూడియో డాన్స్ అకాడమీ డాన్స్ డైరెక్టర్ రిషి సమల్ ఆధ్వర్యంలో చిన్నారి బాలబాలికలు "మత్తు పదార్థాలు వాడొద్దు.. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు" అనే నినాదాలతో ఈ ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందస పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ, చిన్నతనము నుండే డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏపీ తెలుగు ఫిలిం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, మత్తుకు బానిస అయిన వ్యక్తి కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాడని, సమాజానికి కూడా ప్రమాదకరమని తెలిపారు. సినిమాల్లో పొగాకు, మద్యం, ఖైని, గంజాయి, ధూమపానం వంటి మత్తు పదార్థాల ప్రదర్శనను పూర్తిగా నిషేధించాలని ఫెడరేషన్ తరఫున ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో తరచుగా జరగాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో ఏపీ పీపీఎస్ అధ్యక్షులు లబ్బ రుద్రయ్య, యూత్ అధ్యక్షులు నవీన్ యాదవ్, అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ రంజిత్ కుమార్, సోషల్ వర్కర్ కొంచాడా జీవన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత మహాసభ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులు దహనం

విశాలాంధ్ర - కొత్తూరు : 1927 డిసెంబర్ 25న అసమానతలకు, మహిళా వివక్షకు, కుల తత్వానికి మూలమెయిన వర్ణ వ్యవస్థ ఆధారంగా లిఖించబడిన మనుస్మృతిని దహనం చేసిన రోజును పురస్కరించుకుని కొత్తూరులోని నాలుగు రోడ్ల జంక్షన్లో గల అంబేద్కర్ విగ్రహమ్ వద్ద కొత్తూరు దళిత మహాసభ ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాగంగా మనువాదాన్ని వ్యతిరేకిస్తూ సమాజంలో సాంఘిక అసమానతలకు మనుస్మృతి కారణమయిందని మహిళలకు స్వఛ్ఛాస్వాతంత్వాలు లేకుండా చేసిందని ప్రగతికి ప్రతిభకు నిరోధంగా మారిందని అనగారిన వర్గాలకు సమాజిక న్యాయాన్నీ దూరం చేసిందని మనుస్మృతి ఒక అధర్మ శాస్త్రమని, ధర్మసాస్త్రం ఎంతమాత్రం కాదని దళిత మహాసభ సభ్యులు వ్యతిరేకిస్తూ నినాదాలు చేసి మనుస్మృతి ప్రతులను దహనం చేసిరి.ఈ కార్యక్రమంలో దళిత మహాసభ అధ్యక్షులు తొంపల తిరుపతి, ప్రధాన కార్యదర్శి వదాల నాగభూషణం గౌరవ అధ్యక్షులు జమ్మయ్య మాస్టారు, ఉపాధ్యక్షులు గూడబండి సింహచలం,ఎందు నాయుడు, సబ్యులు వినోద్ కూమార్ పాల్గొన్నారు.

క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - కొత్తూరు : క్రిస్మస్ పండగ సందర్భంగా మండలం మెట్టూరు ప్రాంత టీడీపీ జిల్లా నాయకులు. గెడ్డవలస కమలాకర్, టీడీపీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి అరుబోలు దసరధరావులు మెట్టూరులో గల న్యూ జెర్సీలామ్, జీసస్ ఫెలోషిప్ పాస్టర్ల ఆహ్వానం మేరకు వెళ్లి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ రెండు చర్చిలకు టిడిపి జిల్లా నేత కమలాకర్ ఈ వేడుకలకు తన వంతు సహాయంగా స్వీట్స్ 2000 రూపాయులు ఒక చర్చికి మరో చర్చికి స్వీట్స్ 2000 రూపాయలు వంతు న అందజేశారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొరికాన భవాని

విశాలంధ్ర - హిరమండలం : మండలంలోని చర్చలుల్లో క్రిస్టియన్ సోదరి సోదరీ మణులకు పాతపట్నం నియోజకవర్గజనసేన నాయకురాలు కొరికాన భవాని క్రిస్మస్ శుభాకాంక్షలను హిర మండలం మండల జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్ వరపల యోగేశ్వరరావు మరియు జనసేన కార్యకర్తలు ద్వారా గురు వారం తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని చర్చలు అన్నింటికీ కేక్ లను వస్త్రాలు ను అందజేసినట్లు వరపల యోగేశ్వరరావు విశాలాంధ్రకు తెలియజేశారు. యేసయ్యను ఈ సందర్భంగా ప్రార్థనలు చేసుకున్నారు. సమాజంలో అన్నికులాలు మతాలు ఒక్కటే మనమంతా ఈ చిన్న జీవితంలో కలసి మెలిసి ఉందా మని ఆకాంక్సించారు. ఈ జనసేన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసం విశిష్టమైనది

విశాలాంధ్ర - కవిటి : సంవత్సరంలోని 12 నెలలలో ధనుర్మాసం విష్ణుస్వామికి ఎంతో పవిత్రమైదని జిల్లా వికాస తరంగిణి ప్రతినిధి ఈపరి. రమణ మూర్తి అన్నారు.ఈ మేరకు గురువారం ఆయన కవిటి మండలంలో సూరిపుట్టుగ గ్రామంలో గోధాదేవి వైభవం, ధనుర్మాస విశిష్టతపై ప్రజలకు తెలియ జేశారు. అలాగే కరపత్రాలను అందజేశారు. తరుప్పావై 10వ పాశురామ్లో గోపికలను ఎలా మేలుకొల్పిందో తెలియజేశారు.ధనుర్మాసంలో 30 రోజులు అమ్మవారిని కొలిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సూరి రుక్మాంగధర్, సూరి ఉమాపతి, మహిళలు పాల్గొన్నారు.

కళాకారులు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - కవిటి : కవిటికి చెందిన శ్రీవాణిగాన కళా సమితి ఉద్యాన వనం సంగీత కళాకారులు 110 మంది గురువారం కవిటి పుక్కళ్లపాలెం బీచ్లో ఆత్మీయ కలయిక నిర్వహించారు.ఈ సంద ర్భంగా బీచ్లోలో ఆనందంగా గడిపారు. కళాకారులు అక్కడే వంటలు చేసుకుని విందు ఆరగించారు. అనంతరం కళా సమితిలో సీనియర్ కళాకారులు బొంతల కోటి కృష్ణారావు,లోళ్ల కృష్ణారావు, గొనప చందనం లను గౌరవాధ్యక్షులు పండి. దేవేంద్ర మూర్తి, సీనియర్ కళాకారుడు పండి.తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం బీచ్‌లో ఆనందరంగా గడిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : కవిటిలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా కవిటి చర్చిలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.క్రిస్మస్ పర్వదినాన చుట్టుపక్కల గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చికి వచ్చి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బెందాళం. శివ ప్రసాద్, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో ఉన్న ఏసుక్రీస్తు చర్చిలలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఆయా చర్చిలకు సంబందించిన పాస్టర్లు నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రార్ధనకు వచ్చేవారికి పంచి పెట్టారు. పాస్టర్లు ఉదయం నుంచే ప్రార్థనలు, బోధలు చేసారు. సంత బొమ్మాళి, బోరుభద్ర, దండుగోపాలాపురం, పిట్టవానిపెట, నౌపడ, మరువాడ, సున్నాపల్లి, భావనపాడు, శ్రీకృష్ణా పురం తదితర గ్రామాల్లో ఉన్న చార్చీలలో వేడుకలు నిర్వహించారు.

పలాస జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - పలాస : ఉద్దానం ప్రాంత ప్రజలు చిరకాల వాంఛ పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న నినాదంతో ప్రముఖ సామాజిక వేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో గురువారం పలాస లోని ఇందిరా చౌక్ వద్ద మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. జన సాంద్రత ఎక్కువగా కలిగిన ఇందిరా చౌక్ వద్ద పలువురు వ్యాపారులు, వివిధ కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు, మధ్య తరగతి ప్రజానీకాన్ని ఉద్దేశించి 'పలాసను జిల్లా కేంద్రంగా ఎందుకు ప్రకటించాలో వివరిస్తూ దువ్వాడ శ్రీధర్ ప్రసంగించారు. ఉద్దాన ప్రాంతం ప్రధాన కూడలి గా ఉన్న పలాసను జిల్లా కేంద్రం చేయడానికి అన్ని విధాల మౌలిక రంగ సౌకర్యాలు ఉన్నాయని, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, జాతీయ ప్రధాన రహదారి, పలాస కు సమీపంలో మూలపేట ఓడరేవు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, మున్సిపాలిటీ, వందలాది జీడి పరిశ్రమలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా కలిగి ఉన్న పలాస కు తక్షణం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి దువ్వాడ శ్రీధర్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పారిశ్రామికంగా చిన్న తరహా పరిశ్రమల నుంచి ఎక్కువ ఆదాయం కలిగిన పలాస ప్రాంతానికి జనాభా దామాషా పద్ధతిలో తగిన ప్రాధాన్యత దక్కకపోవడం వల్ల, నిధులు ఇతర ప్రాంతాలకు తరలించడమే గాక, ఉద్దానం ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందు పొరుగు రాష్ట్రమైన ఒడిస్సా పాలకుల చే కొంతకాలం పరిపాలించబడిందని, తర్వాత ఆంధ్ర రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పాలకులు పరిపాలించిన గాని ఉద్దానం ప్రాంతం మాత్రం వలసల అడ్డాగానే మిగిలి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాలు పునర్విభజన చేసినప్పుడు ఎంతో వెనకబడిన ఉద్దానం ప్రాంతాన్ని ఎందుకు జిల్లా గా పాలకులు ప్రకటించ లేదో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వంశధార,నాగావళి నదులు ప్రవహిస్తున్నప్పటికీ, ఇంకా పలాస ప్రాంతానికి వంశధార నదీ జలాలు అందకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలివేయడంతో, వీరిపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలతో పాటు ఇతర అసంఘటిత కార్మికులు కూడా ప్రత్యామ్నాయం లేక ఉపాధి కోల్పోయి ఇతర రంగాలకు వలసలు పోవడం పరిపాటయిందన్నారు. విద్య, ఉపాధి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక, త్రాగు, సాగునీరు వంటి రంగాలలో పాటు సామాజికంగా ఈ ప్రాంత ప్రజలు చాలా నష్టపోతున్నారని ఆయన వివరించారు. అందువల్లనే ఇక్కడ వామపక్ష తీవ్రవాదం, గిరిజన రైతాంగ పోరాటం, ఆల్ ఇండియా కిసాన్ మహాసభలు వంటి అనేక ఉద్యమాలు ఉద్దానం ప్రాంతంలోనే కొనసాగిన చరిత్ర పాలకులు గుర్తించాలన్నారు. ఈ సమస్యకు పరిష్కారం పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించడమే ప్రధాన ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు. పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా ఈ ఉద్యమ పోరాటాన్ని మరింత ఉద ృతం చేస్తామని దువ్వాడ శ్రీధర్ (బాబా) హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలాస జిల్లా సాధన కమిటీ సభ్యులుజినగ రామ్ నరేష్ యాదవ్, కూన హేమాచలం, దువ్వాడ నవీన్ చౌదరి, తలాసు ప్రదీప్, బాలయ్య, కళ్యాణం శంకర్ , గొర్ల రామారావు, సిందిరి మురళి, పెంట రమేష్, షావుకారి రవిచంద్ర, గేదెల పురుషోత్తం, కుత్తుం వినోద్, పైల కిషోర్ పాల్గొన్నారు.